విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 06 ఏప్రిల్ 2024 8 పేజీలు

రెడ్డి కంచుకోటను బద్దలు కొట్టేనా?

- 1982 నుంచి రెడ్డిలదే హవా
- ఇప్పటి వరకు రెడ్డిల మధ్యే పోటీ
- మొట్టమొదటి సారిగా బరిలో రెడ్డి, వైశ్య
- ఇద్దరూ బలమైన వ్యక్తులే
- రెడ్డికి చెక్‌పెట్టేందుకు అన్నా రాంబాబు దృష్టి
- రెడ్డి ప్రాధాన్యతను నిలుపుకునేందుకు కందుల కృషి
- రసవత్తరంగా మారిన మార్కాపురం ప్రచారం
- టీడీపీని గెలిపిస్తే జిల్లా కేంద్రం చేస్తానంటున్న కందుల
- సంక్షేమాన్ని చూసి ఓటేయమంటున్న అన్నా రాంబాబు
- అభివృద్ధికి ఆమడ దూరంలో మార్కాపురం

మార్కాపురం నియోజకవర్గం

టీడీపీ
ఎమ్మెల్యే అభ్యర్థి
కందుల నారాయణరెడ్డి

వైసీపీ
ఎమ్మెల్యే అభ్యర్థి
అన్నా రాంబాబు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం నియోజకవర్గం ప్రత్యేకమైంది. 1952లో ఆ నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుంచి నాలుగుసార్లే గౌడ, కమ్మ, ముస్లిం, కాపు సామాజిక వర్గాలకు చెందిన వారు గెలుపొందారు. 1983 నుంచి 2019 వరకు ఆ నియోజకవర్గం రెడ్ల కంచుకోటగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీలు రెడ్లకే టిక్కెట్లు కేటాయించి రంగంలోకి దించారు. రెడ్ల రెడ్ల మధ్యే 1983 నుంచి 2019 వరకు ఎన్నిక జరిగింది. వారిలో కుందూరి, కందుల, జంకె వీరి ముగ్గుర మధ్య ఇప్పటి వరకు పోటీ జరగ్గా తొలిసారిగా రెడ్ల కంచుకోటను బద్దలు కొట్టేందుకు వైశ్య సామాజిక వర్గానికి చెందిన అన్నా రాంబాబు వైసీపీ నుంచి బరిలో నిలిచారు. ఈసారి ఎన్నిక రెడ్లు వర్సెస్ వైశ్య మధ్యే ఇక్కడ పోటీ జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పేరుకు మాత్రమే పార్టీ అధినేతలు ఇక పోటీ మాత్రం రెడ్ల ఆధిపత్యానికి బ్రేక్ వేయాలని వైశ్య వర్గం చూస్తుండగా ఒక్కసారిగా వైశ్య వర్గానికి అవకాశం కల్పిస్తే భవిష్యత్తులో ఈ నియోజకవర్గంలో రెడ్లు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్న ప్రచారం ఆ నియోజకవర్గంలో జరుగుతుంది. మొత్తం మీద వైసీపీ, టీడీపీ మధ్య బరిలో ఉన్న ఇరువురు బలమైన వ్యక్తులు. రాజకీయంగా వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందగా టీడీపీ నుంచి బరిలో నిలిచిన కందుల నారాయణరెడ్డి ఒక్కసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వీరిద్దరి మధ్య ఇప్పుడు రసవత్తరకరమైన పోటీ నెలకొంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తామని, తద్వారా ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మిగతా 2 లో ...

జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపండి

ఆత్మీయ సమావేశంలో దామచర్ల, మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : వచ్చే ఎన్నికలలో సైకో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక ఆస్టోనా ఫంక్షన్ హాలులో శుక్రవారం ఒంగోలు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న దామచర్ల ఈ సందర్భంగా మాట్లాడుతూ సైకో జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 25 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి తీసుకుపోయారన్నారు. ఒక్క పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమలను రాష్ట్రం నుండి తరిమి వేసి నిరుద్యోగులను రాష్ట్రంలో పెంచారన్నారు. వృద్ధులకు ఫించన్‌లు ఇవ్వటంలో కూడా రాజకీయాలు చేయటం దుర్మార్గమన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ జిల్లాతో మాగుంట కుటుంబానికి విడదీయలేదని బంధం మిగతా 2 లో ...

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - బల్లికురవ : తెలుగుదేశం పార్టీతోనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని గత ఐదు సంవత్సరాలలో గ్రామాలలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలంతా తనకు అండగా ఉండి మరొకసారి గెలిపిస్తే గ్రామాలలో అభివృద్ధి చేసి ప్రజలకు అండగా ఉంటానని అద్దంకి నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొనిదెన గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి గ్రామంలో మహిళలను వృద్ధులను యువతీ, యువకులను పలకరిస్తూ బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారెంటీ, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గొట్టిపాటి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటును వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు యువత భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కే.ఇజ్రాయిల్, మండల తెలుగు యువత దూళిపాళ్ల హనుమంతరావు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు..అల్లాడుతున్న ప్రజలు

- చలివేంద్రాల ఊసే ఎత్తని అధికారులు
- తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : రోజు రోజుకు ఎండలు భగ్గున మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ మాసం ప్రారంభం నుంచి సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 9 గంటలకు బయటకు ఏదైన పని మీద వద్దాం అనుకుంటే ఎండ వేడిమి అల్లాడుతున్న పరిస్థితి నెలకొంది. వృద్ధులు, చిన్నారులు సైతం ఎండలకు సోలిపోతున్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఇలా ఉంటే మే నెల వచ్చే సరికి ఎలా ఉంటుందోనని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రతల ఆధారంగా బాపట్ల జిల్లాలో ప్రజలు రానున్న రోజులు అంచనా వేసుకుని ఎలా ఉంటుందో అని ఆందోళన చెందుతున్నారు. ప్రయాణాలు చేసే వారు పలు పనులు మీద బాపట్ల జిల్లా కేంద్రంకు వచ్చే వారు కనీసం తాగునీటి కోసం అలమటిస్తున్న పరిస్థితి నెలకొంది. బాపట్ల మున్సిపాల్టీ ఇప్పటి వరకు తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. పన్నుల రూపంలో ప్రజలను ముక్కు పిండి వసూళ్లు చేయటమే కానీ ప్రజలకు అవసరమైన తాగునీటిని ఏర్పాటు చేయటంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తుంది.

- మరోవైపు వైద్య ఆరోగ్య శాఖ తమకు ఏమీ పట్టనట్లు వ్యహరిస్తుంది. ప్రజలకు సమాచారం చేరవేయం అప్రమత్తం చేయటం కూడా లేదు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం, ఎండల నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం తదితర వాటిపై వైద్య, ఆరోగ్య, శాఖ యంత్రాంగం ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ సదరు శాఖ అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యమే. ఆయా శాఖ అధికారులు తామంతా ఎన్నికల హడావుడిలో ఉన్నామంటూ ప్రజల కష్టాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

- గతంలో వేసవిలో గ్రామ పంచాయతీ నిధులతో ఊరూరా చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రాల్లో ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లు, చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం చలివేంద్రాల జాడే కానరావడం లేదు. ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ సారి ముందుకు రాకపోవటం శోచనీయం. బస్టాండు, రద్దీ ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యాలు కానరావడం లేదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను వైద్య, ఆరోగ్యశాఖ అందుబాటులో ఉంచాల్సి ఉన్నా సదరు శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాల్లో నిలువ నీడ లేదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచలేదు. ఇప్పటికైన అధికారులు చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వేసవి తాపం నుంచి ఉపశమనం కల్గించే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిచాల్సిన అవశ్యకత ఎంతైన ఉంది.

జిల్లా కలెక్టర్‌ని ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లాకు నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గరుడ్ సుమిత్ సునీల్ బాధ్యతల స్వీకరణ అనంతరం శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్‌ని కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతలు, పోలీస్ శాఖ, పరిపాలక అధికార యంత్రాంగం మధ్య సమన్వయము, జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఎన్నికల సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

శరీరం డిహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ఎండలు పెరుగుతున్నందున శరీరం డిహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. ఇందుకోసం మంచినీరు ఎక్కువగా తాగాలని ఆయన సూచించారు. కలెక్టరేట్ యంత్రాంగం నిర్వహణలో ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, స్థానిక సంస్థల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగానూ చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఆర్.శ్రీలత, కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మండలంలోని కేసినేనిపల్లి గ్రామంలో బాబు సూపర్ సిక్స్, బాబు షురిటి భవిష్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. యర్రగొండపాలెం తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు, మండల కన్వీనర్ వలరాజు ఆధ్వర్యంలో జరిగింది.ముందుగా వైసిపి పార్టీ నుండి సుమారుగా 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. వీరిని తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపండి

(మొదటిపేజీ తరువాయి)

వుందన్నారు. జిల్లా అభివృద్ధిలో మాగుంట కుటుంబానికి కీలక పాత్ర అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ మాట్లాడుతూ రాష్ట్రాన్ని జగన్ రాక్షస కబంధ హస్తాల నుండి కాపాడుకోవాలన్నారు. వచ్చే ఎన్నిలలో కలిసి కట్టుగా వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. బిజెపి ఒంగోలు నియోజక వర్గం కన్వీనర్ యోగయ్యయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనను సాగనంపేందుకే టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పడిందన్నారు. జగన్ రెడ్డి పాలన తాలిబన్ల పాలన కన్నా దుర్మార్గం గా ఉందన్నారు. ఆచరణ కు సాధ్యం కాని హామీలను ఇచ్చి రాష్ట్ర ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. టబాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. టిడిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, తాతా ప్రసాద్, మంత్రి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ఐ సీతారామయ్య, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, రాయపాటి అజయ్, కాటా రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసీపీకి తిరుగుబాటు తప్పదు

టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల నమ్మకాన్ని కోల్పోయాడని, రాష్ట్రంలో వైసీపీకి తిరుగుబాటు తప్పదని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మార్టూరుకు చెందిన తగేడ్ల ఆంజనేయులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు మరో 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి నిలువునా మోసం చేశారన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా మాట తప్పి మడమ తిప్పారన్నారు. ఆయన కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు సైతం విలువ లేకుండా ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారన్నారు. అందుకే అనేకమంది నాయకులు ప్రజల కోసం పనిచేసే జగన్మోహన్ రెడ్డి తీరుతో విసిగి వేసారి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. మార్టూరుకు చెందిన సీనియర్ నాయకులు తగేడ్ల ఆంజ నేయులుతో పాటు పొనపల్లి శ్రీనివాస్, పసుమర్తి శ్యాం కుమార్, గోపన బోయిన చిన్న వెంకటేశ్వర్లు, అట్లూరి రత్నం, నువ్వుల శ్రీనివాసరావు, నువ్వుల నాగేశ్వరరావు, పచ్చవ శ్యామ్, తన్నీరు శ్రీని వాసరావు, సయ్యద్ బాజీ సుభాని, పాల్ 30 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తొండపు ఆది నారాయణ, రజాక్, కామినేని జనార్దన్, తాటి నాగేశ్వరరావు,చల్లగుండ్ల కృష్ణ కమ్మ శివ నాగేశ్వరరావు, చల్ల గుండ్ల సుబ్బారావు,కన్నెగంటి శ్రీనివాసరావు,మండవ కోటేశ్వరరావు, కామినేని సుబ్బారావు, తిమ్మయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిద్దాం

విశాలాంధ్ర - బాపట్ల : రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చడానికి కావాల్సిన అన్ని ముంద స్తు చర్యలు తీసు కుంటున్నా మని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ముందస్తు రక్షణ పరమైన చర్యలలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు శు క్రవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్సిల్ కార్యాలయాలు, కొరియర్ సర్వీస్ సెంటర్లను,ఆన్లైన్ డెలివరీ పాయింట్లను జిల్లాలోని పోలీస్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసినారు. నిర్వహిస్తున్న రికార్డులను, పార్సిల్ సామాగ్రిని, వస్తువులను పరిశీలించి, యాజ మాన్యానికి విధులు నిర్వహించే సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం అన్ని కోణాలలో పటిష్ట భద్రత పరమైన చర్యలను తీసు కుంటున్నామన్నారు. వాహనాల తనిఖీ, బైండోవర్లు, సాయుధ దళాలతో ఫ్లాగ్ మార్చ్,గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా కొరియర్, పార్సిల్ ద్వారా కూడా అక్రమ నగదు,సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించే వస్తువులు, ప్రజలను ఆకర్షించడానికి ఉపయోగించే వస్తువులు రవాణా జరిగే అవకాశం ఉన్నది కనుక,ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలోని కొరియర్, పార్సిల్ కార్యాలయాలను శు క్రవారం క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లా డుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగటానికి అన్ని విధాల ముందస్తు జాగ్రత్తలు తీసు కుంటున్నామని, దీనికి ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని, ఏదైనా అనుమానా స్పదంగా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నా యని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

రెడ్డి కంచుకోటను బద్దలు కొట్టేనా?

(మొదటిపేజీ తరువాయి)

బలమైన అస్త్రంతో కందుల నారాయణరెడ్డి ప్రచారంలో దూసుకుపోతుండగా ఏళ్ల తరబడి నిరీక్షణతో ఎదురు చూస్తున్న పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ప్రారంభించిన ఘనత మాదేనంటూ వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కోట్ల రూపాయలు మేరుగా వారి బ్యాంకు అకౌంట్‌లో జమ చేయించి వారిని ఆర్థికంగా అన్ని రంగాలుగా అభివృద్ధి చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని మరోసారి అవకాశం కల్పిస్తే మార్కాపురం అభివృద్ధిని చేసి చూపిస్తానంటూ అన్నా రాంబాబు తెలుపు తున్నారు. జిల్లాలో మార్కాపురం నియోజకవర్గం ఓ ప్రత్యేకమైంది. ఇక పోటీ కూడా రసవత్తరకరంగా మారింది. వాస్తవానికి వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరిగింది. పునర్విభజనలో మార్కాపురాన్ని కేంద్రంగా జిల్లా చేయాలని పెద్ద ఎత్తున ఆ ప్రాంత వాసులు ఆందోళన చేశారు. ప్రస్తుత జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వంద కిలోమీటర్ల దూరంలో మార్కాపురం ఉంది. మార్కాపురం నుంచి 60 కిలోమీటర్లు గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజక వర్గాలు ఉన్నాయి. మార్కాపురంతో పాటు గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి ప్రాంతాలను కలిసి జిల్లాను ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత వాసుల బలమైన కోరిక, ఆకాంక్ష. దానిని ఏర్పాటు చేయడంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైఫల్యం చెందిందని చెప్పాలి. జిల్లా కేంద్రం చేయడానికి మార్కాపురం అన్ని విధాలుగా అనువైన ప్రాంతం. ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలంటే మార్కాపురం జిల్లా కేంద్రం తప్పనిసరి. అలాంటిది మార్కాపురం జిల్లా కేంద్రం కాకపోవడం ఆ ప్రాంత వాసుల్లో కొంత నిరాశ ఉన్నప్పటికీ రెడ్డి ప్రాబల్యం కలిగిన ఆ ప్రాంతం దానిని మరిచిపోయి వైసీపీకి ఎంతవరకు అండగా ఉంటారనేది ప్రశ్నార్థ కంగా మారింది. అయితే ఈసారి మార్కాపురం నుంచి వైసీపీ తరపున బరిలో ఉన్న అన్నా రాంబాబు వైశ్య వర్గానికి చెందిన వ్యక్తి 2019లో గిద్దలూరు నియోజకవర్గం నుంచి పోటీచేసి విజయం సాధించారు.

ప్రస్తుతం మార్కాపురం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు వైశ్య సామాజిక వర్గానికి చెందిన వారు ఎవరూ పోటీ చేయలేదు. మొట్టమొదటిసారి అన్నా రాంబాబు బరిలో ఉన్నారు. ఇక్కడ రెడ్లదే హవా. ఈ నియోజకవర్గం రెడ్లకు కంచుకోటగా ఉంది. అలాంటి ఈ ప్రాంతంలో అన్నా రాంబాబు రెడ్లనందరినీ సమన్వయం చేసుకొని ఎంతవరకు విజయం సాధిస్తారనేది అందరిలో ఉత్కంఠ. అయితే అన్నా రాంబాబుపై ఎలాంటి రాజకీయ అవినీతి ఆరోపణలు లేవు. అందరిని కలుపుకుపోయే వ్యక్తిగా ఆ ప్రాంతంలో గుర్తింపు ఉంది. ఇదే ఆయనకు బలం.

ఇక తెలుగుదేశం పార్టీ నుంచి బరిలో ఉన్న కందుల నారాయణరెడ్డి తన రెడ్డి సామాజిక వర్గాన్ని బలంగా నమ్ముకున్నారు. ఈ నియోజకవర్గంలో ఒక్కసారి వైశ్యులకు అవకాశం ఇస్తే భవిష్యత్తులో రెడ్లకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారు తుందని ఆర్యవైశ్యుల వ్యక్తిని ఓడించాలని దీనికి పార్టీలకు అతీంగా రెడ్లందరూ ఏకం కావాలని నినాదంతో ముందుకెళ్తున్నారు. వాస్తవానికి 1952లో ఎన్ వెంకయ్య, గౌడ్ సామాజికవర్గం లోక్ పార్టీ తరపున గెలవగా 1967లో చప్పిడి వెంగయ్య కమ్మ సామాజికవర్గంకు చెందిన వ్యక్తి. ఇండిపెండెంట్ వ్యక్తిగా పోటీచేసి గెలిచారు. 1972లో ఎం నాజర్‌బేగ్ ముస్లిం కాంగ్రెస్ పార్టీ నుంచి 1978లో పూలసుబ్బయ్య సీపీఐ బలిజ సామాజిక వర్గం నుంచి విజయం సాధించారు. అక్కడి నుంచి 1983లో వివి నారాయణరెడ్డి తెలుగుదేశం నుంచి 1985లో కేపీ కొండారెడ్డి కాంగ్రెస్ నుంచి 1989 కేపీ కొండారెడ్డి కాంగ్రెస్ నుంచి 1994లో జంకె వెంకటరెడ్డి టీడీపీ రెబల్ అభ్యర్థిగాను 1999లో కేపీ కొండారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి 2004లో కేపీ కొండారెడ్డి కాంగ్రెస్ నుంచి 2009లో కందుల నారాయణరెడ్డి టీడీపీ నుంచి 2014లో జంకె వెంకటరెడ్డి వైసీపీ నుంచి 2019లో కుందూరు నాగార్జునరెడ్డి వైసీపీ నుంచి ఇప్పటి వరకు పోటీచేసి విజయం సాధించారు. వీరికి ప్రత్యర్థులు గాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే పోటీ చేశారు.

మొత్తం మీద రెడ్డి కంచుకోటగా ఉన్న మార్కాపురం నియోజక వర్గంలో మొట్టమొదటి సారిగా వైశ్య సామాజిక వర్గానికి చెందిన అన్నా రాంబాబు బరిలో నిలవడం అందరిలోను చర్చనీయాంశంగా మారింది. మొత్తం మీద వీరి మధ్య పోటీ కూడా రసవత్తరకరంగానే ఉంది. ఇప్పటి వరకు ఎవరు గెలిచినా మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదు. అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉంది. ఇప్పటికీ విద్య, వైద్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో లేవు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జటిల మవుతుంది. ఇక తాగునీటి పరిస్థితి చెప్పనవసరం లేదు. గుక్కెడు నీటికోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సిందే. వ్యవసాయ రంగం పూర్తిగా వర్షాధారంపై ఆధారపడివుంది. ఈ ప్రాంతంలో వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీరు వస్తే తప్ప ఈ ప్రజలకు జీవనభృతికి ఇబ్బంది లేకుండా ఉండుద్ది. లేదంటే నిత్యం కరువు కాటకాలతో పోరాడాల్సిన పరిస్థితి నెలకొంది.

విసుగెత్తిస్తున్న లోవోల్టేజ్

- సరిపడా లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు
- పట్టించుకోని విద్యుత్‌శాఖ అధికారులు

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలో ఘోరాతి ఘోరంగా లోవోల్టేజ్ సమస్యతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలం రావటం.. లోవోల్టే సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం ప్రతి ఏడాది పారిపాటిగానే మారింది. లోవోల్టేజ్ సమస్యల పైన ఇప్పటికే పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలిపిన ప్రయోజనం లేక పోయింది. కొమరోలులో విరివిగా గృహాలు పెరుగుతూ, విద్యుత్ మీటర్ల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ట్రాన్స్ఫార్మర్ల సంఖ్య పెరగకపోవడంతో లో ఓల్టేజ్ సమస్య నెలకొంటుంది. ఈ సమస్యను పరిష్కరిస్తారో లేదా విద్యుత్ సబ్‌స్టేషన్ మీదికి సామాన్య ప్రజలు దండయాత్ర చేయాలో చూడాలి మరి.

చలివేంద్రం ప్రారంభించిన విద్యుత్ శాఖ అధికారులు

విశాలాంధ్ర-కనిగిరి : జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా శుక్రవారం కనిగిరి విద్యుత్ డివిజన్ ఆఫీసు దగ్గర ఉచిత మంచినీటి పంపిణీ కొరకు ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. హరిబాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి చలివేంద్రాన్ని ప్రారంభించినారు. విద్యుత్తు డిస్కం అధికారి రాచగర్ల సంజీవరావు, సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమాకాంత్ పాల్గొని విద్యుత్ యూనియన్ సిబ్బందిని అభి నందించారు. ఎక్స్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు మొట్టమొదట కార్మిక శాఖ మంత్రిగా పనిచేసే కార్మికుల యొక్క కష్టసుఖాలు తెలుసుకుని అనేక పదవులను అలంకరించిన వ్యక్తిగా మహోన్నతమైన వ్యక్తి అని జయంతి రోజున చలివేంద్రాన్ని ప్రారంభించడం హర్షించే విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్ కే నాయబ్ రసూల్, డివిజన్ కార్యదర్శి సిహెచ్ హరికృష్ణ, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, జి కృష్ణకుమార్, జి రమేష్, వెంకటరత్నం, హరీష్, జి గోపి, నాగభూషణము, హాజీము, .వలి ,భాష, అనంతయ్య, మల్లయ్య, పై చిన్న, డి శ్రీనివాసులు విద్యుత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గం తెలుదేశం పార్టీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి కడియాల ఆధ్వర్యంలో ముండ్లమూరు మండలం నాయుడు పాలెం పంచాయతీ పెదరావిపాడు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన 15 మంది వైస్సార్సీపీ పాలనపై విసుగు చెంది శుక్రవారం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ఉమ్మడి అభ్యర్థి లక్ష్మి వారిని ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీ లో చేర్చు కున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ జగన్ పాలన పై విసుగు చెంది అపార్టీ కిగుడ్ బై చెప్పి టిడిపిలో చేరు తున్నారని అన్నారు. భారీ చేరికలు జరుగనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లలిత్ సాగర్, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను నారపుశెట్టి పాపారావు పాల్గొన్నారు.

జగన్ పర్యటనను విజయవంతం చేద్దాం

పార్టీ శ్రేణులకు శివప్రసాదరెడ్డి పిలుపు



విశాలాంధ్ర-దర్శి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 7తేదీ పొదిలిలో 8తేదీ దర్శిలో నిర్వహించే రోడ్ షో బహిరంగా సభని జయ ప్రదమం చెయ్యాలని దర్శి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి డాక్టర్ బుచేపల్లి శివప్రసాదరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ప్రొటోకాల్ అనుసరించి జగన్ మోహన్ మోహన్‌రెడ్డిని కలిసే అవకాశం ఉంటుందని తెలిపారు.

కుటుంబంలో పిల్లలందరికీ..తల్లికి వందనం పథకం

విశాలాంధ్ర-గిద్దలూరు : ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంటిలో చదువుతున్న పిల్లలు ఎంతమంది ఉన్న ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున తల్లి ఖాతాలో జమ చేయటం జరుగుతుందని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సతీమణి శ్రీమతి పుష్పలీల మహిళలకు వివరించారు. గిద్దలూరు పట్టణంలో 7వ రోజు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 10వార్డులో పోలీస్ స్టేషన్ వీధి, కోటగడ్డ వీధి, అంకాలమ్మ వీధి, శర్మ వీధి, గుర్రెడ్డి కాంప్లెక్స్ వీధుల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన వారు టీడీపీ జనసేన బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరులో స్థానికంగా నివాసం ఉండే తమకు మద్దతుగా నిలిచి ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గతంలో శాసనసభ్యులుగా ఉన్న అశోక్‌రెడ్డి పట్టణంలో ఎంతో అభివృద్ధి చేశారని, పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి సంక్షేమం అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలంతా స్థానికంగా నివాసం ఉండే తమకు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీజేపీ, జనసేన, నాయకులు పాల్గొన్నారు.

కాటంరాజు తిరునాళ్ల మహోత్సవానికి ఆహ్వానం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం అధ్యక్షులు ఓ.వెంకటయ్య అధ్యక్షతన కాటంరాజు తిరునాళ్ళ కరపత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా కాటంరాజు దేవస్థానం అధ్యక్షులు పల్లెబోయిన వెంకటరాజు యాదవ్ హాజరయ్యారు. ఈనెల 8వ తారీకు జరగబోవు కాటంరాజు తిరుణాళ్ళ మహోత్సవానికి గిద్దలూరు నియోజకవర్గం నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరై కాటంరాజు స్వామి కృపా-కటాక్షాలను పొందాలని ఆహ్వానించారు. ప్రధాన కార్యదర్శి మేకన బోయిన గురు ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాటంరాజు తిరునాళ్ళను వైభవంగా, ఘనంగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టామని చెప్పారు. ఉపాధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ తిరునాళ్ళ మహోత్సవానికి విచ్చేయు భక్తులందరికీ ప్రసాద వితరణ, మంచినీటి సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ తిరునాళ్ళకు కాటంరాజు భక్తులు, యాదవులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు గోపాల్ యాదవ్, రాజు యాదవ్, చల్లా కృష్ణ యాదవ్, సూర్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీరయ్య యాదవ్, విజయరామరాజు యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, రాజయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు మాదిగల గెలుపు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపు మాదిగల గెలుపు మంద కృష్ణ మాదిగ మాట మాదిగల మాట ఒక్కటే అంటూ ప్రకాశం జిల్లా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్ మాదిగ అన్నారు. శుక్రవారం సంతనూతలపాడు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బియన్ విజయ్ కుమార్ పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశంలో ఆనంద్ మాదిగ మాట్లాడుతూ మహాజన నేత మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఎన్డీఏ కుటమిలో భాగంగా విజయ్ కుమార్‌కి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సారధ్యంలో మద్దతు తెలియజేయడం జరిగిం దన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో మాదిగల గెలుపు తెలుగుదేశం పార్టీ గెలుపు అన్న నినాదంతో ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు గ్రామ గ్రామాన తిరిగి విజయ్ కుమార్ గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మాదిగల పట్ల వివక్షత పాలన కొనసాగుతుందని విమర్శించారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు వర్గీకరణకు కట్టుబడి ఏబిసిడి వర్గీకరణ చేసిన సందర్భంలో ఈ రాష్ట్రంలో 22వేలు మంది మాదిగలు లబ్ది పొందారని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సుప్రీంకోర్టులో జరుగుతున్న వర్గీకరణ తీర్పు రిజర్వ్ లో ఉందన్న విషయాన్ని కూడా సభముఖంగా తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ నుండి వర్గీకరణ విషయంలో ప్రభుత్వం నుండి లాయర్ ను కూడా నియమించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడుగా ఆనాడు మొదటిసారి జరిగిన ప్లీనరీ సమావేశంలో ఎమ్మార్పీఎస్‌కు కట్టుబడి ఉన్నానని ఆనాడు హామీ ఇచ్చారు. అంతకుముందు ఎంపీగా ఉంటూ ఢిల్లీలో లేఖ రాసిన సందర్భాన్ని కూడా ఆనంద్ మాదిగ గుర్తు చేశారు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల పర్యటనలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఆర్పిఎస్ ఆశయాలను కొనసాగిస్తానని గతంలో చేసిన విధంగా వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని బాబు చెప్పడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూనూరి క్రిస్టఫర్ మాదిగ తిరువీధుల బాబు మాదిగ పాలేపోగు బాబురావు మాదిగ లీగల్ అడ్వైజర్ తెల్ల వెంకటేశ్వర్లు మల్లవరపు చిట్టి మాదిగ పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

ఐ.పి.49/2023

ముక్కమళ్ళ సుబ్బమ్మ - పిటీషనరు

వర్సెస్

ముక్కమళ్ళ వెంకటేశ్వర్‌రెడ్డి మరియు ఒకరు - రెస్పాండెంట్లు

టు

ఆర్ 1 : ముక్కమళ్ళ వెంకటేశ్వర్‌రెడ్డి, తండ్రి బాల కోటిరెడ్డి, డో.నెం.1/203-ఎ-188-బి, విద్యానగర్, మార్కాపురం టౌన్ మరియు మండలం.

పై నెంబరు ఐ.పి.నందు1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టువారి ద్వారా ఐ.పి. నోటీసులు ఎన్నిమార్లు పంపినను తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుచున్నారు. కావున కోర్టువారు 1వ రెస్పాండెంటు అయిన మీకు పేపరు ప్రకటన ద్వారా ఐ.పి. నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా తేది : 25-04-2024న ఉదయం 10.30ని॥లకు నీవు స్వయంగాకాని లేదా వకీలు ద్వారాగానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

వాయిదా : 25-4-2024

(కోర్టువారి ఉత్తర్వులతో)

ఆర్.వి.నాగేశ్వర శాస్త్రి, అడ్వకేట్, మార్కాపురం-523316, ఎ.పి.

మహారాజశ్రీ ప్రకాశం జిల్లా ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం.95/2022 ఇన్ ఓ.యస్.నెం.2/2013 మధ్యలో

ఇట్లా పురఫ్ ఇట్లా రాములమ్మ, వగైరా డి.హెచ్.ఆర్స్

మరియు

పొన్నుర్పు యర్రయ్య (Died), వగైరాలు - జె.డి.ఆర్స్

టు :

పొన్నుర్పు వెంకట బ్రహ్మయ్య, తండ్రి (లేటు) యర్రయ్య, హిందువు, వయస్సు 32 సం॥లు, యస్.టి. కాలనీ, రాజుపాలెం నివాసం,గుండ్లసముద్రం పోస్టు, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నంబరు దావాలో పై కోర్టువారు పాస్ చేసిన డిక్రీ ఉత్తర్వులు అమలు నిమిత్తం దిగువ చూపిన ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయ పత్రం పొందు నిమిత్తం పై తెలిపిన డి.హెచ్. ఆర్స్‌పై నెంబరు అమలు పిటీషన్ ఇ.పి.నెం. 95/2022ను పొన్నుర్పు యర్రయ్య వారసులు అందరిపై దాఖలు చేయగా, మీకు అనేక పర్యాయములు పై కోర్టువారు నోటీసులను పై కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపినను అవి అనివార్య కారణముల వలన మీకు చేరుట లేదు. కావున ఈ నోటీసు ద్వారా మీకు తెలియపరచడం ఏమనగా తేది 12-04-2024న ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయముగా గాని, లేక మీ తరఫున వకీలు ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై పై నెంబరు ఇ.పి.లో మీ అభ్యంతరములు మరియు ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల సదరు ఇ.పి.నెం. 95/2022ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియచేయడమైనది.

E.P. Schedule

Prakasam District - Santhanuthalapadu Sub Registration - Pernamitta Grama Panchayath and Village - Sy.No.114, an extent of 98 3/4 gadies out of total extent of Ac.8-94 cents is boundred by :- East: Devarakonda Anjaiahd's Land, South: Land of Sudhanagutna Venkata Subba Rao, West: Lands of Mannam Thirupathi Swamy and others, North: 30 feet road.

Within the above boundareis 1/4th Joint share of the 1st defendant in out of 98 3/4 gadies of site of schedule property.

// పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

కాసు అంజిరెడ్డి, న్యాయవాది, ఒంగోలు, ప్రకాశం జిల్లా. సెల్ : 9440591544.

స్థలం : ఒంగోలు, తేది : 05-04-2024.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు । శనివారం 06 ఏప్రిల్ । 2024

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శుక్రవారం స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా జగ్జీవన్ రామ్ డాక్టర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు అని, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన జగ్జీవన్ రామ్ బాబూజీగా ప్రసిద్ధి చెందారని, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని, 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను కీలక పాత్ర పోషించారని, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని దారపనేని కొనియాడారు. పంగా సిద్దు యాదవ్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

పిల్లి హజరత్తయ్యకు పురస్కారం

విశాలాంధ్ర-సింగరాయకొండ : సాహితీవేత్త, వ్యాయామ ఉపాధ్యాయులు, పిల్లి హజరత్తయ్య ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు, (భారతీయ భాషా సంస్థ), (విద్యా మంత్రిత్వశాఖ ఉన్నత విద్యా శాఖ, భారత ప్రభుత్వం ఘనంగా సత్కరించారు. క్రోధి నామ సంవత్సర ఉగాదివేడుకల్లో భాగంగా నెల్లూరులో శుక్రవారం నిర్వహించిన జాతీయ ఉగాది కవిసమ్మేళనంలో కవితా గానం చేసిన పిల్లి హజరత్తయ్యను ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్ర సంచాలకులు ఆచార్య డా. మాడభూషి సంపత్ కుమార్ సన్మానించారు. భారతీయ భాషా సంస్థ వారి అరుదైన పురస్కారం దక్కిన పిల్లి హజరత్తయ్యను పలువురు సాహితీ వేత్తలు అభినందించారు.

ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధానమంత్రి బాబు జగజీవన్ జయంతి సందర్భంగా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఏ.శేషయ్య జగజీవన్ రావుకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఘన నివాళులర్పించిన వారిలో కందిమళ్ళ గంగాధర్, ఉన్నం సుబ్బారావు, వై.పి.వీరయ్య,పాటిబండ్ల జకరయ్య, కిషోర్, జనరాజుపల్లి బాలరాజు, పాటిబండ్ల చార్లెస్, వంశి,కర్ణ ప్రసాదు, బక్క మొగవ, బక్కరాజు రోశయ్య, చింపిరయ్య, తదితరులు పాల్గొన్నారు.

జేసీపీని గెలిపించండి : శీలం వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - చీరాల : బీసీలకు రాజ్యాధికారం రావాలంటే జెసిపి పార్టీని గెలిపించాలని చేతి వృత్తుల ఐక్య వేదిక చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శీలం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం చేతి వృత్తుల ఐక్యవేదిక ఎమ్మెల్యే అభ్యర్థి శీలం వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బడుగుల జీవితాల్లో వెలుగులు నిండాలంటే చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీకి ఓటు వెయ్యాలన్నారు. బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ మచ్చలేని నాయకుడు శీలంని గెలిపించుకోవాలన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రాష్ట్రంలో పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన హనుమంతునిపాడులో శుక్రవారం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు, ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా నాకు సహకరించి మా విజయానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరికి వేడుకుంటున్నానని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,దద్దాల నారాయణ తెలిపారు. అలానే జగనన్న నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయితే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజీఆర్ సుధాకర్ బాబు, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై.ఎం.ప్రసాద్ రెడ్డి, ఆస్ట్రేలియా పార్టీ విభాగం కన్వీనర్ చింతల చెరువు సూర్యనారాయణరెడ్డి, మండల ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి,గాయం ఈశ్వరమ్మ,కనిగిరి ఏఎంసీ మార్కెట్ యాడ్ డైరెక్టర్ మరియు వాణిజ్య జనరల్ సెక్రటరీ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, వైస్ ఎంపీపీ శోభ,బెంజిమెన్, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, మద్ది తిరుపతయ్య,సర్పంచ్ కత్తి రాజారావు, గురు ప్రసాదు ఆదినారాయణరెడ్డి, వెంకీ, వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తాం

బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-కురిచేడు : మండల కేంద్రమైన కురిచేడులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు 116వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి పాల్గొని జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావు అని ఆ మహానీయుని జయంతి వేడుకల్లో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. జగజ్జీవన్ రావు నాయకత్వం వ్యక్తిత్వం సేవ ప్రజాస్వామిక వ్యవస్థకు గొప్ప బలాన్ని చేకూర్చి పెట్టారని తెలియజేశారు. దళిత బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు ఆయన ఆశయాలకు కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రుసుము నాగిరెడ్డి సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి నాగిరెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జి దేవప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ ఖండే గంగయ్య, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు షేక్ సైదా, సర్పంచి కేసనపల్లి కృష్ణయ్య, నక్క రామకృష్ణ, బోరిగొర్ల గోవిందు, ముక్తిపుడి కిరణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు వైవి సుబ్బయ్య, కాసు భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు వెంకట నరసయ్య, కాణాల శివారెడ్డి, ఆవుల లక్ష్మి వెంకటరెడ్డి, సచివాలయం కన్వీనర్ నరసింహులు, అంకె గోపాలకృష్ణ కేసనపల్లి నాగేశ్వరరావు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మూసేపల్లి అభిమానులు పాల్గొన్నారు.

దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కనిగిరిలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహానీయుడని గుర్తు చేసుకున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఆలోచనలను ఏకీభవించి అంటరానితనాన్ని నిర్మూలించడానికి కృషి చేశారు. జగజ్జీవన్ రామ్ నడిచిన బాట అనుసరించిన ఆదర్శాలు చూపిన సంస్కారణ మార్గాలు ఆదర్శనీయమని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు యెనుబరి రవీంద్రబాబు, నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసీన్, సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు అధ్యక్ష కార్యదర్శులు పుట్టా సుబ్బారావు, మీరావాలి, ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ ఏఐటియుసి నాయకులు కాసిం వలి, కిరణ్, నాసర్ పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఉప ఆరోగ్య వైద్య శాఖ అధికారిణి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు డెంగ్యూ జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డి మాధవి లత అన్నారు. మండలంలోని వేముల గ్రామాన్ని శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల గొల్లపూడి రితిక్ పౌల్ అనే బాలుడికి డెంగ్యూ లక్షణాలతో జ్వరం రావడంతో వెంటనే ఒంగోలు రిమ్స్‌కు తీసుకువెళ్లారు. జ్వరం తగ్గడంతో గ్రామానికి తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న జిల్లా ఉప వైద్య శాఖ అధికారిని మాధవి లత ఆ బాలుడు కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులతో పాటు ఆ బాలుడుతో మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎస్సీ కాలనీలో చుట్టూ పక్కల గృహాల లోని నీటి తొట్టెలను పరిశీలించారు. మురుగునీరు నిలవ లేకుండా చేసుకోవాలని తెలియజేశారు. ఎవరికైనా జ్వరం వచ్చి మూడు రోజులు పాటు తగ్గకుండా ఉన్నట్లయితే వెంటనే మీ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తీసుకువెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని వైద్య సేవలు పొందాలన్నారు. అనంతరం గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ముండ్లమూరులోని ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం లతో అన్ని ప్రోగ్రామ్ లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని ఎం జాస్మిన్, సబ్ యూనిట్ అధికారి బసవారెడ్డి, సి హెచ్ ఓ నారాయణరావు, హెల్త్ సూపర్వైజర్ సుబ్బారావు, ఏఎన్ఎం హిమబిందు, జమీల బేగం, తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి మండలంలో దాహం కేకలు

- నెలరోజులుగా సరఫరా కాని సాగర్ జలాలు
- ట్యాంకర్లను ఏర్పాటు చేయని అధికారులు
- అడుగంటిన భూగర్భ జలాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : పిసిపల్లి మండల కేంద్రానికి పలు గ్రామాలకు నెల రోజులుగా సాగర్ జలాలు సరఫరా కాకపోవడంతో గ్రామాల్లో ప్రజలు గుక్కెడు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని గ్రామాల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి స్టోరేజి నుంచి మండలంలోని గ్రామాల ప్రజలకు నీటి సరఫరా జరుగుతుంది. గత నెల మార్చి ఆరవ తేదీ మండల కేంద్రానికి సాగర్ జలాలు వచ్చాయని అప్పటినుండి నేటి వరకు నీటి సరఫరా జరగడంలేదని సిపిఎం పార్టీ నేత పి మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు మా కాలనీలో మాకు సాగర్ జలాలే దిక్కని గత నెల రోజులుగా సాగర్ జలాలు మండల కేంద్రానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి ప్రారంభంలోనే మంచినీటి కష్టాలు తీవ్రతరం కావడంతో రానున్న రెండు నెలల పూర్తి వేసవిలో తాగునీటి కష్టాలు తలచుకుంటే భయాందోళనలు కల్గు తున్నాయని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత మండల జిల్లా అధికా రులకు మంచినీటి సమస్యను పరిష్కరించాలంటూ ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎటువంటి ఫలితం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు లేక భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడంతో గ్రామాల్లో బోర్లలో చుక్కనీరు బయటకు రావడం లేదు. దీంతో ప్రజలు మంచినీటి కోసం పడుతున్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని నీళ్ల కోసం ప్రజల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. గ్రామాల్లో ప్రజలు తా గందుకు తప్పనిసరై మినరల్ వాటర్‌ను కొనుక్కొని దాహార్తి తీర్చు కుంటున్నారు. నీటి అవసరాలు తీర్చుకునేందుకు సుదూర ప్రాంతా ల్లోని వ్యవసాయ పొలాల్లోని బోర్ల వద్ద నుంచి మోటార్ సైకిళ్లపై తెచ్చు కుంటున్నారు. గ్రామాల్లో మంచినీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది మంచినీటి ఇబ్బందులు ఎదురయ్యాయని ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అన్ని గ్రామాలకు ట్యాంకర్లు ఏర్పాటు చేసి మంచినీటి ఇబ్బందులు తొలగించ కుండా కేవలం కొన్ని గ్రామాలకే తూతూ మంత్రంగా ట్యాంకర్లు ఏర్పాటు చేశారని ప్రజలు విమర్శి స్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అన్నీ గ్రామాలకు ట్యాంకర్లు ఏర్పాటు చేసి మంచినీటి కష్టాలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వైసీపీలోకి చేరిన 40 కుటుంబాలు

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని దిగువ మెట్ట తండాకు చెందిన 40 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి దిగువమెట్ట తాండ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కుందూరు నాగార్జునరెడ్డి సమక్షంలో 40 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరాయి. నాగార్జునరెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే మళ్లీ ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోతుల రామారావుతో దామచర్ల సత్య భేటీ

విశాలాంధ్ర-టంగుటూరు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది నియోజకవర్గంలో పలువురు నాయకుల కలయిక రాజకీయ ప్రాధాన్యత చోటు చేసు కుంటుంది. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి దామచర్ల సత్య శుక్రవారం టంగుటూరులోని కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావును వారి నివాసం వద్ద భేటీ అయ్యారు. రాబోయే ఎన్నికల్లో కొండపి నియోజకవర్గంలో టీడీపీ గెలుపు కోసం వీరి ఇరువురి మధ్య సమాలోచనలు జరిగాయి. ఈసారి తెలుగుదేశం పార్టీ గెలవడమే గాక భారీ మెజార్టీ మీద దృష్టి సారించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అందుకోసం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని కలుపుకొని గెలుపు కోసం కృషి చేయాలని దామచర్ల సత్య ఆయనను కోరారు. నియోజకవర్గ రాజకీయాలలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించబోతున్నారని ప్రచారం జరుగుతుంది. గత ఎన్నికల్లో కందుకూరు నుంచి పోతుల రామారావు పోటీ చేస్తూ ఉండగా కొండేపి నియోజకవర్గంలో పెద్దగా దృష్టి సారించలేక పోయారు. ఇప్పుడు పోటీకి దూరంగా ఉంటున్నారు. కాబట్టి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం తన వంతుగా కృషి చేస్తారని కొండపి నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బాబుజగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : బాబు జగ్జీవన్‌రామ్ అణగారిన కులాలకు చేసిన సేవలు మరువలేనిదని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం నందు శుక్రవారం బాబు జగ్జీవన్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ముందుగా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విందు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులుమద్దినేని హరిబాబు బాపట్ల పార్లమెంట్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి తాటితోటి నరసింహరావు బాపట్ల ఎస్సీ సెల్ సెక్రటరీ దార్ల రామారావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపి గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు శంకర్, ఎం రంగనాయకమ్మ మండల తెలుగుయువత అధ్యక్షుడు ముప్పరాజు శ్రీను,మహిళ అధ్యక్షురాలు నార్నె మాధవి, కోటేశ్వరరావు పాలపర్తి శ్రీను, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు వంకాయలపాటి యలమంద టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

10న బీసీల ఆత్మగౌరవ సభ

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రకాశం జిల్లా బీసీల ఆత్మగౌరవ సభను ఈనెల 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు పొదిలిలోని శ్రీ మంజునాథ కళ్యాణ మండ పంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకాశం జిల్లా బలహీన వర్గాల సమాఖ్య తెలిపింది. ఈ బలహీనవర్గాల ఆత్మ గౌరవ సభకు ముఖ్య అతిథి గా తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు,జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ హాజరవుతున్నట్టు వారు తెలిపారు. ఈ సభ కు జిల్లాలోని బలహీన వర్గాలు హాజరై విజయవంతం కోరారు.

అర్ధవీడు మండలంలో వైసీపీకి ఝలక్

- ◆వైసీపీ కంచుకోటలో తెలుగుదేశం పంజా
- ◆వరుస చేరికలతో అధికార పార్టీకి గుబులు
- ◆టీడీపీలో చేరిన మాజీ ఎంపీపీ

విశాలాంధ్ర-గిద్దలూరు : అర్ధవీడు మండల వైసీపీకి, టీడీపీ గుబులు పుట్టిస్తుంది. మండలంలో టీడీపీలోకి వరుస చేరికలతో వైసీపీ కంచుకోటగా ఉన్న అర్ధవీడులో ప్రస్తుతం తెలుగుదేశం తన పంజా విసురుతూ ముందు కు దూసుకుపోతుంది. ఇటీవల వైసీపీని వీడిన ఎంపీపీ, మండల ముఖ్య నాయకుల బాటలోనే మరి కొంతమంది ముఖ్య నాయకులు అధికార పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని టీడీపీ కార్యాల యంలో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి ,ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు రాఘవరెడ్డిల సమక్షంలో అర్ధవీడు వైసీపీ ముఖ్య నాయకుడు, మండల మాజీ ఎంపీపీ పాలుగుళ్ల పురుషోత్తమ రెడ్డి, తన ఆధ్వర్యంలో వైస్ సర్పంచ్, వార్డు మెంబరు, 100 కుటుంబాలతో సహా అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన అర్ధవీడు వైస్ సర్పంచ్ సిరివెళ్ల బాలయ్య వార్డ్ మెంబర్ మద్దెల గాలెమ్మ మద్దెల చిన్న సుబ్బారాయుడు పఠ్రా రాములు షేక్ వలి కీర్తి వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ తోట చిన్నసుబ్బరాయుడు, ఒర్సు రమణయ్య చందా రంగసుబ్బయ్య, దూదేకుల ఖాసీం పీరా ,రేగులగడ్డ గోపి, ముక్కు శ్రీరాములు, పఠ్రా శ్రీనివాసులు, రెడ్డిచెర్ల చిన్నన్న, దేవరాజుగట్టు శ్రీను దిబ్బగాళ్ల సాయి దేవరాజుగట్టు ఏడు కొండలు కీర్తి (ఆటో) వెంకటేశ్వర్లు దిబ్బగాళ్ల నెమిలిగుండం కీర్తి రమణ దిబ్బగాళ్ల రంగ ప్రసాద్ పొలిశెట్టి రంగస్వామి మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

దళితుల, మైనారిటీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-ఒంగోలు: దళితులు మైనార్టీల పక్షాన నిలబడి వారి అభివృద్ధిని కాంక్షించినది కాంగ్రెస్ పార్టీవారికి సంక్షేమ ఫలాలు అందించినదని కాంగ్రెస్ పార్టీ అని బి.ఆర్ గౌస్ అన్నారు. మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగజీవన్ రామ్ 117 వ వర్ధంతి పురస్కరించుకొని ఒంగోలు అసెంబ్లీ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.ఆర్.గౌస్ ఒంగోలు నగరంలోని నెల్లూరు బస్టాండ్ మరియు కలెక్టరేట్ ఎదురుగా గల జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇస్లాంపేటలోని మక్కా మదీనా మసీదుల్లో ప్రార్థనలు జరిపి ముస్లిం సోదరులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కరిముల్లా ఖాన్ ఒంగోలు నగర మైనార్టీల అధ్యక్షులు షేక్ రఊఫ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి కిషోర్ షేక్ అబ్దుల్ ఒంగోలు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియన్ ఎస్ ఎన్ పాడు అసెంబ్లీ అధ్యక్షులు గుత్తి రాజు పాల్గొన్నారు.

రెట్టింపు ఉత్సాహంతో పని చేద్దాం..

- బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి

విశాలాంధ్ర-దొనకొండ: వైసీపీ పార్టీ గెలుపు కోసం రెట్టింపు ఉత్సాహంతో పని చేద్దామంటూ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసా దరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఆయన మండల నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా జగ నన్న చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఓటర్లకు వివరించాలన్నారు. 2004 నుండి తమ కుటుంబం చేసిన సేవలను చూసి ఆదరించిన మండల ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో తిరిగి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. 7వ తేదీ ఆదివారం కొనకనమిట్ల అడ్డరోడ్డు వద్ద జగనన్న బస్సు యాత్ర కార్యక్రమం జరగనుందని, మండలం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శివప్రసాదరెడ్డి కోరారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, నూనె వెంకటరెడ్డి, గుంటు అజయ్, తాళ్లూరి నగేష్, గొంగటి పోలిరెడ్డి, ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్, తమ్మనేని సుబ్బారెడ్డి, కాలూరి రమణయ్య, ఎగ్గోని క్రిష్ణారెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-కొల్లూరు : సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని కొల్లూరు ఎస్ఐ రవీంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం కొల్లూరు మండలపరిధిలోని ఈపూరు లంక, రావికంపాడు, కొల్లూరు ఎస్సీ ఏరియాల్లో బీఎస్ఎఫ్, స్థానిక పోలీసులు మార్చ్‌పాస్ట్ నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించారు. సమస్యాత్మక గ్రామాలలో పోలీసులు చేపట్టిన ప్రత్యేక మార్చ్‌పాస్ట్‌ల వల్ల ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. గ్రామాలలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా అందరూ సహకరించాలని ఈసందర్భంగా కోరారు.

జగజ్జీవన్‌రామ్ జీవితం అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చీరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలం శామ్యూల్ మోజెస్,అలీంబాబు, కర్రెద్దుల సురేష్,యర్రాకుల శ్రీనివాస్ యాదవ్,బండ్లమూడి విజయకుమార్, రామరాజు యాదవ్, తోట శివనాగేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేష్‌ను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నూతనంగా ఎన్నికైన చీరాల బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌ను మర్యాదా పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రమేష్,సెక్రటరీ కే. ఉదయభాస్కర్, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రాజు శ్రీనివాసరెడ్డి,రాజా సల్మాన్,మిక్కిలి పుల్లయ్య,చల్లా సురేష్,జికే ఈశ్వరరెడ్డి,కొండయ్య,అనిల్,చైతన్య, మణినాగశయన, కె.వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-దర్శి : దర్శి ప్రభుత్వ హైస్కూల్ శుక్రవారం సాధారణ ఎన్నికలు 2024 కు సంబంధించిన పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి ఎంవిఎస్ లోకేశ్వర రావు జిల్లా ట్రైనింగ్ ఇంచార్జ్ సుబ్బారావు తహసీల్దార్ సుజాతలు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించుకుందాం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోనిపేర్న మిట్ట గ్రామం నందు వడ్డే పాలెం నందు శుక్రవారం సంఘీల సమీక్ష సమావేశం ఈ సమావేశానికి వడ్డెర ఫైనాన్స్ ఫెడరేషన్ డైరెక్టర్ పల్లపు మహేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని బీసీల అభివృద్ధికి పెద్ద పీఠవేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల వైయస్సార్సీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి జేసిఎస్ నాయకులు కత్తినేని శ్రీనివాసరెడ్డి మండల బీసీ కన్వీనర్ గుంజి ఏడుకొండలు, వడ్డెర సంఘనాయకులు బందారు సుబ్బారావు తన్నీరు సుబ్బారావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలన నుంచి రాష్ట్రం విముక్తి పొందాలి

- కనిగిరి టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : జగన్ రాక్షసి పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ కు విముక్తి కోరుకుంటూ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వస్తున్న ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని కనిగిరి టీడీపీ బీజేపీ జనసేన కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పామూరు పట్టణంలో అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీ ఏడవ వార్డు మెంబర్ పిడుగు శ్రీనివాసులు ఆధ్వర్యంలో 72 కుటుంబాలు, కార్ స్టాండ్ నుండి 12 కుటుంబాలు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. వారికి కండవలు కప్పి పార్టీలోకి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రంగం అభివృద్ధి లేదన్నారు. వెనకబడిన కనిగిరి ప్రాంతంలో సాగునీరు తాగునీరు, రైల్వే, నిమ్జ్, ట్రిపుల్ ఐటీ గురించి పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ఎలాంటి జీవనాధారం లేక వలసలు బాట పట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కావాలని బలముగా రాష్ట్ర ప్రజలు కోరుకుంటూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కనిగిరి నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండి సేవలు అందిస్తానన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు చౌదరి, యారవ శ్రీనివాసులు, పందిటి హరీష్, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, షేక్ కాజా రహమతుల్లా దోలా శేషాద్రి ఆర్ ఆర్ ఆర్ రఫీ, ముబీనా మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అత్యాచార, హత్య కేసుల్లో ఉద్యోగాలు ఇవ్వాలి

-కలెక్టర్ దినేష్ కుమార్‌ను కోరిన దళిత నేత నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు: ఎస్సీ ఎస్టీ అత్యాచార, హత్య కేసుల్లో రిలీఫ్ ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు జిల్లా కలెక్టర్ దినేష్ కుమరుకు డిమాండ్ చేశారు. శుక్రవారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా, కోలాస్ ముందున్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ దినేష్ కుమార్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు కలెక్టర్ దినేష్ కుమరుతో మాట్లాడారు. 3 నెలల్లో హత్య, అత్యాచారం కేసుల్లో రిలీఫ్, ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉన్నా, సంవత్సరాలు గడిచినా, కోడూరి శాంతి, దేవరంపాటి రత్నమ్మ, మొలతోటి వెంకట్రావు హత్య కేసులతో పాటు, కోట పేరయ్య బలవన్మరణం కేసులో రిలీఫ్, ఎంప్లాయిమెంట్, మంత్లీ పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. మార్చి 6 న కలిసి రిలీఫ్ ఫైళ్ళ క్లియరెన్స్ గురించి మాట్లాడిన విషయాన్ని నాగేంద్ర గుర్తు చేశారు. కలెక్టర్ హామీ ఇచ్చి నెల రోజులు అవుతున్నా ఒక్క కేసులో కూడా రిలీఫ్ మంజూరు చేయలేదన్నారు. రిలీఫ్ ఫైళ్లను త్వరగా క్లియర్ చేయాల్సిందిగా డిఆర్ఓ కు చెప్పానన్నారని, ఒక్క ఫైల్ కూడా క్లియర్ కాలేదన్నారు.సి సెక్షన్ సూపరిండెంట్ తో మాట్లాడితే, ఫైల్స్ ప్రాసెస్లో ఉన్నాయని చెప్పారని, డిఆర్ఓ ను కలిస్తే ఫైల్స్ ప్రాసెస్లో ఉన్నాయని చెప్తున్నారని, మిమ్మల్ని అడిగితే నా దగ్గరకు రాలేదని అంటున్నారని, ప్రాసెస్ అంటే కోల్డ్ స్టోరేజ్ గోడౌనా అని నాగేంద్ర కలెక్టర్ ను ప్రశ్నించారు. జిల్లాకు 5 కోట్ల రూపాయలు రిలీఫ్ ప్రభుత్వం నుండి రావాల్సి ఉందని, మూడు నెలల క్రితం వచ్చిన కోటి రూపాయల నిధులనుంచి ఒక్క రూపాయి కూడా ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఎందుకు ఇవ్వలేదని నాగేంద్ర కలెక్టర్ ను ప్రశ్నించారు. కోటి రూపాయలను వెంటనే బాధితులకు ఇవ్వాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. అలాగే, తాళ్లూరు, మద్దిపాడు, దర్శి మార్కాపురం చీమకుర్తి పోలీస్ స్టేషన్లలో నమోదైన ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధిత మహిళలకు రిలీఫ్ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నాగేంద్ర జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, చర్మకారుల డబ్బు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంద్రాజుపల్లి ఆంజనేయులు మాదిగ, మాల మహానాడు నాయకులు బిళ్ళా చెన్నయ్య ఉన్నారు.

బాబుజగజ్జీవరామ్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-టంగుటూరు : బాబు జగజ్జీవన్‌రామ్ 117వ జయంతిని టీడీపీ బిజెపి జనసేన ఆధ్వర్యంలో టంగుటూరులో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ నగర్ లోని జగజ్జీవన్‌రామ్‌కు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టంగుటూరు బొమ్మల సెంటర్లోని జగజ్జీవన్‌రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పులే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ టంగుటూరు మండల అధ్యక్షులు కామని విజయ కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం కస్తూర్తి భాస్కర్ జక్కుల శ్రీను, కుమ్ము భాను, బిజెపి మండల అధ్యక్షులు బాలకోటయ్య, కృష్ణ మురళి రాము జనార్ధన్ ప్రదీప్ పాల్గొన్నారు.

ప్రతి ఓటూ కీలకమే:పాలేటి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికలలో చీరాల నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఓటు కీలకమేనని,ప్రచారంతో పాటు ప్రతి ఒక్క ఓటరును కలిసి వారు పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసే వరకు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి పాలేటి రామారావు అన్నారు.స్థానిక తెదేపా కార్యాలయంలో చీరాల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌లు,బూత్ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య విజయం సాధించ దానికి వ్యూహం,పోల్ మేనేజ్మెంట్ పై దిశానిర్దేశం చేశారు. వాడరేవు గ్రామస్తులు కొండయ్యను కలిసి మద్దతు తెలిపారు. కీర్తివారి పాలెం గ్రామస్తులు కొండయ్యకు మద్దతు ప్రకటించారు. కొండయ్య మాజీ మంత్రి జాగర్ల మూడి పద్మావతిని మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికలపై చర్చించారు.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక విప్లవయోధుడు బాబుజగ్జీవన్‌రామ్



విశాలాంధ్ర - అద్దంకి : దేశ స్వాతంత్రం కోసం,సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జె.పంగులూరు మండలం ముప్పవరం టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు.ఎమ్మెల్యే రవికుమార్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు శ్రామికులు, సామాన్యులు,అణగారినవర్గాలకు సామాజిక, ఆర్థిక, సమా నత్వం అందించేందుకు జగ్జీవన్‌రామ్ చేసిన కృషి మరువలేనిదని దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేస్తూనే సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులు బాబుజగ్జీవన్‌రామ్ అని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, మందా నాగేశ్వరరావు, ఆమోస్, పూనూరి నరేంద్ర,కుక్క పల్లి ఏడు కొండలు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

పోల్ మేనేజమెంట్,ఈవీఎంలపై అవగాహన

- కలెక్టర్ , ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పోల్ మేనేజ్మెంట్, ఈ.వి.ఎం. మేనేజ్మెంట్‌పై ప్రిసైడింగ్ ఆఫీసర్లకు అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు స్పష్టమైన అవగాహన ఉండాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్‌కుమార్ చెప్పారు. ఈ దిశగా ఒంగోలు నియోజకవర్గంలోని పి.ఓ.లకు, ఏ.పి.ఓ.లకు శుక్రవారం స్థానిక కేంద్రీయ విద్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 423 మందిని 10 గ్రూపులుగా చేసి వేరు వేరు తరగతులలో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి.ఓ.లకు, ఏ.పి.ఓ.లకు రెండు విడతలలో ట్రైనింగ్ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించామన్నారు. మొదటి విడతలో భాగంగా ఈ నెల 5 మరియు 7వ తేదీలలో శిక్షణకు ఏర్పాట్లు చేశామన్నారు. రెండో విడత ట్రైనింగ్ ఈ నెల 12 మరియు 13 తేదీలలో ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, ఈ.వి.ఎం.ను ఏవిధంగా అనుసంధానం చేయాలి, ఈ. వి. ఎం.లలో ఏదైనా సాంకేతిక సమస్య ఎదురైతే వాటిని మార్చడానికి అనుసరించాల్సిన విధానం, మాక్‌పోల్ నిర్వహణ, ఎన్నికలు ముగిశాక ఏపి వివరాలు నమోదు చేసుకోవాలి, పి.ఓ. డైరీ, అనుబంధ పత్రాలను పూర్తి చేయడం తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్‌లో కూడా ఈ వివరాలు ఉన్నాయన్నారు. పి.ఓలు, ఏపి.ఓ.లు తమ హ్యాండ్ బుక్కు క్షుణ్ణంగా చదివి ఆయా అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టరు స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు రోజు పోలింగ్ కేంద్రానికి చేరినప్పుడే ఆ ప్రాంగణంతో పాటు కమ్యునికేషన్ వ్యవస్థ, మొబైల్ నెట్ వర్కు పరిశీలించుకోవాలని ఆదేశించారు. పోలింగ్ ముగిశాక ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్ను సంబంధిత రిసెప్షన్ కేంద్రానికి అప్పగించేంతవరకు సహాయకారులుగా ఓ.పి.ఓలు కూడా తమతో ఉండేలా చూడాలని పి.ఓలు, ఏ.పి.ఓ.లు ఈ సందర్భంగా కలెక్టరును కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ దిశగా ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. ఓ.పి.ఓ.లకు కూడా మండల స్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. గత ఎన్నికలలో మాదిరిగా ఈ.వి.ఎం.లు అన్నీ ఒంగోలుకు కాకుండా ఎన్నికలు ముగిసిన గంటలోపే చేరేలా యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజక వర్గాలకు మధ్యంతర రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఈ విధంగా పోలింగ్ సిబ్బందిపై భారం పడకుండా చూస్తున్నామని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని ఆయన అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలు పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం సన్నద్ధమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.వి. సుబ్బారెడ్డి, పోస్టల్ బ్యాలెట్ల నోడల్ ఆఫీసర్ మరియు మాస్టర్ ట్రైనర్ విశ్వేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. జస్వంతరావు, ఒంగోలు తహశీల్దార్ సుజనకుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

బలంగా పని చేస్తే విజయం సాధిస్తాం: ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ ,జనసేన కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి బలంగా పనిచేస్తే విజయం సాధిస్తామని మాజీ ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కనిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వడం హర్షించే విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి జనసేన కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు బాల నాగేంద్ర , రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాస్ రమేష్ , ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్ , పామూరు మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, వీసీపల్లి మండల అధ్యక్షులు బండారు రాజు, వెలిగండ్ల మండల అధ్యక్షులు ప్రవీణ్, హనుమంతుని నాయకులు ఆకుపాటి వెంకటరావు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ రేషన్ బియ్యం మిల్లులపై ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలో అక్రమ రేషన్ బియ్యం మిల్లులపై సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడులు గురువారం రాత్రి రాజుపాలెం గ్రామంలో వున్న 3 మిల్లులలో సోదాలు నిర్వహించారు. ఈ సోదలలో 2 మిల్లులలో లేకపోగా ఒక మిల్లులో 39 బస్తాల అక్రమ రేషన్ బియ్యం వున్నట్లు గుర్తించారు. రేషన్ బియ్యం వున్న మిల్లు యజమానులు సహకరించక పోవడంతో అధికారులు, పోలీసుల సమక్షంలో తాళాలు పగులగొట్టి మిల్లును తెరిచారు. గోదాములోని 39 బస్తాల రేషన్ బియ్యం,5 రేషన్ బియ్యం గోతాలు పట్టుకుని కేసు నమోదు చేశారు. బియ్యం గోడౌమును సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు.ఈకార్యక్రమంలో యం అర్ ఓ రామకృష్ణ శివ ప్రసాద్, అర్ఐ ముకుంద హరి,యస్ ఐ సాంబ శివయ్య,వీఆర్ఓ కాసిం,గురవా రెడ్డి,కృష్ణ రెడ్డి,గోడం డి టి తిరుపతి రెడ్డి,ఎన్ఫోర్స్మెంట్ డి టి జితేందర్ పాల్గొన్నారు.

బాబుజగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గం టిడిపి క్యాంపు కార్యాలయంలో దర్శి తెలుగు దేశం పార్టీ జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి కడియాల శుక్రవారం స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా జగ్జీవన్ రామ్ డాక్టర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు అని, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన జగ్జీవన్‌రామ్ బాబూజీగా ప్రసిద్ధి చెందారని, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని, 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను కీలక పాత్ర పోషించారని, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని కొనియాడారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కడియాల, డాక్టర్ లలిత్ సాగర్ వైసీపీ నాయకులు నివాళులర్పించారు.

మీ దీవెనలే నా గెలుపునకు సోపానాలు

విశాలాంధ్ర - బాపట్ల : మీ దీవెనలే నా గెలుపుకు సోపానాలు అని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ తన ఎన్నికల ప్రచారంలో పెద్దల నుంచి ఆశీర్వాదాలు తీసుకుంటున్నారు. పట్టణంలో 26,30,31 వార్డుల్లో వేగేశన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో పర్యటిస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే బాపట్లను బంగారు బాపట్లగా మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో వేగేశన ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేశానని ప్రజాప్రతినిధిగా నా సేవలను మరింతగా విస్తృతంగా చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయా వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు వేగేశనకు పూలమాల తో స్వాగతం పలికారు.

ఘనంగా బాబుజగజ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలో బాబు జగ్ జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బ్రంహయ్య మాదిగ నాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా యమర్పియస్ నాయకులు జగ్ జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్ మాదిగ, సుధా మాదిగ, కన్న మాదిగ,యోబు మాదిగ,దానియేలు మాదిగ,సాగర్ మాదిగ,సుబ్బయ్య మాదిగ, చిన్న మాదిగ,మోజెస్ మాదిగ పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటికి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూ టమి తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం,శంఖారావం -సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో దాసరిపల్లి పంచాయితీలో గల గముల్లపాలెం,ఎస్సీపాలెంలో క్యాలెండర్లు పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు ఒంగోలు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. మండల టీడీపీ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు కస్టర్ ఇన్చార్జి గాయం తిరుపతిరెడ్డి,మురహరి నరసయ్య,గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి,సాని కొమ్ము బ్రహ్మరెడ్డి,బలసాని కోటయ్య, చీకటి వెంకట సుబ్బయ్య,కోటపాటి శేషయ్య, సుంకి శాలీగన్,కృప య్య, రామయ్య, ఓబులేష్, చిన్న శేఖర్,చిన్న,రోశయ్య, నరేంద్ర గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై పిఓలకు అవగాహన

విశాలాంధ్ర-చీమకుర్తి : సంతనూతలపాడు చీమకుర్తి మండలాల పి.ఓ, ఏ.పీ.ఓలకు ఎన్నికల అవగాహన సదస్సును శుక్రవారం జెసి మరియు సంత నూతలపాడు రిటర్నింగ్ అధికారి రేసంకి గోపాలకృష్ణ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులు పాత్ర కీలకమని అందుకే ఈ తడవ కేవలం ఉపాధ్యాయులు పర్మినెంట్ ఉద్యోగులకు మాత్రమే డ్యూటీలు వేయడం జరిగిందని, కాంటాక్ట్ బేసిక్, అంగనవాడి తదితర ఉద్యోగస్తులకు విధులు నిర్వహణ లేదని కాబట్టి మనం తగిన జాగ్రత్తలతో పోలింగ్ విధులు నిర్వహించాలని అన్నారు. వారికి ఎన్నికల విధుల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మాక్ పోలింగ్ విధానం,మాక్ పోలింగ్ స్టేషన్ను నిర్వహించడం జరిగింది.

బీసీల సంక్షేమమే ఎన్డీయే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో బీసీల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ముందుకు అడుగులు వేస్తుందని అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీ బీసీ డిక్లరేషన్ ను ప్రవేశపెట్టిందని ముత్తుముల అశోక్ రెడ్డి గారు అన్నారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొంగలవీడు పంచాయతీలోని చంద్రారెడ్డి పల్లె గ్రామానికి చెందిన 35 బీసీ కుటుంబాలు గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి మరియు ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి గార్ల ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరులంతా ఐక్యమత్యంగా పోరాడి గిద్దలూరు అసెంబ్లీ, ఒంగోలు పార్లమెంటు ఎంపీ స్థానాలకు అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన చల్లా ఓబయ్య, బిల్లా రంగయ్య, బిల్లా రవి వార్డ్ మెంబర్ , చాబోలు కాశన్న, శ్రీరాములు, రమణ, నారాయణ రెడ్డి, నాగేశ్వర రావు, కమాల్, కుసుమమ్మ, గంగాదేవి, చల్లా రాజా నరసింహులు, లక్ష్మీ దేవి, సుబ్బులు, లక్ష్మీ దేవి, సరస్వతి, సిద్ధమ్మ, పిరమ్మ, సుమలత, ఈశ్వరయ్య, కసమ్మ, రమణమ్మ, పెద్ద సిద్దమ్మ, పద్మ, వెంకట లక్ష్మమ్మ, జయమ్మ, రాజమ్మ, కృష్ణవేణి, తోట శ్రీను, పీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకే ఎమ్మార్పీఎస్ మద్దతు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని జానపాటి రాజా కాంప్లెక్స్‌లో టిడిపి మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కనిగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు జేపీ రాజ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఎన్డీఏ కూటమికి మాదిగలం మద్దతు ఉంటుందని ఆయన పిలుపు మేరకు ప్రతి మాదిగ పల్లెలో ప్రచారం నిర్వహిస్తామని కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని ఆయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు యంగన్న బోయమడుగు వెంకటాద్రి ఎన్ చిన్న మాలకొండయ్య షేక్ అబ్దుల్ పాలకొల్లు వెంకటేశ్వర్‌రెడ్డి ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య మాలకొండయ్య ఆరో వార్డు నెంబర్ బలబద్ర రవి నాయకులు పాల్గొన్నారు.

బాబుజగ్జీవన్‌రామ్‌కు నివాళులు

విశాలాంధ్ర-పామూరు : అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషిచేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్ డి మౌలాలి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుబ్బారావు, మండల కార్యదర్శి ప్రభాకర్ ,రైతు సంఘం నాయకులు రఘునాథ్ రెడ్డి, సీపీఐ నాయకులు మహేష్, ప్రసాద్, సత్తార్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

రూట్ మార్చ్ నిర్వహించిన వేటపాలెం పోలీసులు

విశాలాంధ్ర - వేటపాలెం : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు చీరాల సబ్ డివిజన్ పోలీస్ అధికారి బేతపూడి ప్రసాద్ ఉత్తర్వులు మేరకు జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వేటపాలెం ఎస్సై జి. సురేష్ వారి సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బందితో వేటపాలెంలోని లక్ష్మీపురం, అక్కాయపాలెం, చల్లారెడ్డిపాలెం, దేసాయిపేట గ్రామాలలో శుక్రవారం రూట్ మార్చ్ నిర్వహించారు.అదేవిధంగా వాహనాలను తనిఖీలు నిర్వహించారు.దేశాయిపేట ఏరియా నందు పెట్రోలింగ్ నిర్వహించి ఆయా ఏరియా పరిధిలో ఉన్నటువంటి రౌడీ షీటర్స్ కూడా వారి ఇంటి వద్దనే కౌన్సిలింగ్ చేశారు.ప్రజలందరూ గమనించాలి మీ పరిధిలో జరగబోవు ఎన్నికల నందు శాంతి భద్రతలకు విఘాతం కలిగించు వారి సమాచారాన్ని పోలీస్ వారికి తెలియజేయాలని స్థానిక ప్రజలను పోలీసు వారు కోరారు.

పట్టుదలతో ఎన్నికల్లో పని చేయాలి

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - యద్దనపూడి : కృషి పట్టుదలతో అందరూ కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో పని చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.మండలంలోని పూనూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ఏలూరి నీ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అలసికట్టుగా రాబోయే ఎన్నికల్లో పనిచేయాలన్నారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు బోయపాటి సాంబశివరావు, ఈరపనేని వాసు, రాత కొండ వరద,బత్తుల రాము,ఈదల అనిల్ కుమార్, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, యలగాల పున్నారావు బోయపాటి హనుమంతరావు, హరిబాబు, పసుపులేటి మార్కండేయులు ఈరపనేని కోటయ్య, సుధాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటా: సజ్జా హేమలత

విశాలాంధ్ర - చీరాల : చేనేత బిడ్డగా రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చేనేతలందరు తనకు మద్దతుగా నిలవాలని టీడీపీ సీనియర్ నాయకురాలు డాక్టర్ సజ్జా హేమలత అన్నారు.జాండ్రపేట 3వ వార్డులో డాక్టర్ సజ్జ హేమలత ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. సజ్జ హేమలత మాట్లాడుతూ చేనేత సమస్యలపై పోరాడేందుకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలుస్తున్నానని చేనేతలందరు మద్దతుగా నిలవాలని అన్నారు. చేనేతలు ఎక్కువగా ఉన్న చీరాలలో చేనేతలకు అసెంబ్లీ టికెట్ రాజకీయ పార్టీలు కేటాయించలేదని రేపు చేనేతలకు సమస్యలు వస్తే ఎవరి దగ్గరకు వెళ్ళాలని ప్రశ్నించారు. చేనేతల గొంతు అసెంబ్లీలో వినిపించాలని స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలుస్తున్నానని కోరారు.

హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలి

- డీహెచ్‌పీఎస్, కేవీపీఎస్

విశాలాంధ్ర-ఒంగోలు: హక్కుల కోసం అడుక్కోకూడదని, పోరాడి సాధించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కులవివక్ష పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, ప్రధాన కార్యదర్శు బి రఘురాం పిలుపునిచ్చారు.స్థానిక కలెక్టర్ వద్ద ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని సంఘ సంస్కర్త దళిత నాయకుడు అయిన డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ విగహానికి డిహెచ్‌పిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు ,కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు పూలమాల వేసి ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్ మాట్లాడుతూ బాబు జగజీవన్ రావు ఏప్రిల్ 5వ తేదీ 1908లో జన్మించి అనేక రకాల కుల వివక్షతను ఎదిరించి ఎన్నో కష్టాలు పడి ఉన్నత విద్యాభ్యాసం చేసి భారతదేశానికి స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడి అనేక రకాల సామూహిక అసాంఘిక కార్యక్రమాలకు వ్యతిరేకంగా దేశంలోని కుల వివక్షత పై సాంఘిక వివక్ష పై ఎన్నో పోరాటాలు చేశాడు అని, భారతదేశం స్వతంత్ర అనంతరం తొలి ఉపప్రధానిగా ఎన్నికవడం ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుందని అంతేకాకుండా భారత కేంద్ర కార్మిక మంత్రిగా పని చేస్తూ కార్మికుల కోసం కార్మికుల సంక్షేమం కోసం పలు చట్టాలు, కార్మిక మంత్రిగా ఉన్నప్పుడే జరిగిందని 6 జూలై 1986 తేదీ అనారోగ్యంతో మరణించారని తెలియజేశారు. నేడు దేశంలోని దళితులు చాలా క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న హక్కులను హరించే విధంగా చేస్తున్నారని, పోరాడే శక్తుల పట్ల ఊపా చట్టం లాంటి వాటిని ఉపయోగించి భయాందోళనలకు గురి చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, బాబు జగజ్జివన్ రావు తెలియజేసినట్టు హక్కుల కోసం అడుక్కోకుండా, పోరాడి సాధించుకోవాల్సిన బాధ్యత దళితులపై ఉందని వారు తెలియజేశారు. లికెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు మాట్లాడుతూలి అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వం అయినా అభివృద్ధి అయ్యేందుకు అవకాశం ఉన్నా పథకాలను ఎత్తివేస్తూ దుర్మార్గమైన చర్య కు ఓడిగడుతున్నారని దీనికి వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో దళితులంతా ఐక్యమై పోరాడాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లికెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి. మోజేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

సముద్రతీర గ్రామాలను అభివృద్ధి చేస్తా

- కోన రఘుపతి

విశాలాంధ్ర - కర్లపాలెం : మండల పరిధిలో ఉన్న సముద్ర తీర గ్రామాల్లో పూర్తి స్థాయి అభివృద్ధి చేసేలా అన్ని చర్యలు తీసుకుంటానని బాపట్ల ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ స్పీకర్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి స్పష్టం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్లపాలెం మండలంలో శుక్రవారం ఆయన పెద్ద గొల్లపాలెం,గణపవరం, పెద్దపులుగు వారిపాలెం,నర్రావారిపాలెం పంచాయతీల్లో ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్లపాలెం నుంచి పెదపులుగువారిపాలెం రహదారికి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని దానిని డబల్ రోడ్డుగా విస్తరణ చేస్తున్నామన్నారు.అంతే కాకుండా పెదపులుగువారిపాలెం,తుమ్మలపల్లి, నర్రవారిపాలెం పంచాయతీలకు కలిపి కట్టవాద వద్ద తాగునీటి చెరువును ఏర్పాటు చేస్తున్నామన్నారు.కరోనా కనుక రాకుండా ఉండి ఉంటే ఈపాటికి గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఉండేవారిమని ఆయన వివరించారు. రాబోయే ఐదు సంవత్సరాలలో సముద్రతీరా గ్రామాల్లో పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తామన్నారు.అంతే కాకుండా నిజాంపట్నం దగ్గర నిర్మిస్తున్న పోర్టు సైతం మన కర్లపాలెం మండలానికి అనుసంధానంగా ఉందని ఆ పోర్టు వల్ల కూడా తీర గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు.జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను,ఎంపీగా నందిగాం సురేష్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ సీతారామిరెడ్డి,ఎంపీపీ వనజ, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, అంకమ్మ, నాని,ఏడుకొండలు, నక్క లలిత కు మారి, కాగిత కరుణకుమారి, ఎంపీటీసీలు లక్ష్మణ్, సుబ్బారెడ్డి, ఆదిలక్ష్మి, ఉపాధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి తరానికి బాబూజగ్జీవన్‌రామ్ ఆదర్శం

- అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : నేటి తరానికి బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శనీయుడని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ అన్నారు.శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జయంతి సందర్భంగా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అణగారిన వర్గాలు వివక్షకు గురవుతున్న తరుణంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిస్వార్థ పోరాటాలతో ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు ఆనాటి క్విట్ ఇండియా ఉద్యమం,శాసనొల్లంఘన ఉద్యమా లలోనూ గాంధీజీతో కలిసి అడుగులు వేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, వెల్ఫేయిర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి,అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవ వధువరులను ఆశీర్వదించిన గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : పలు వివాహ శుభకార్యాలలో శుక్రవారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. మండల పరిధిలోని ముక్తేశ్వరం గ్రామానికి చెందిన అడపాల హనుమంతరావు, ఈశ్వరమ్మ దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై నూతన వధూవరులను శ్రీనివాసరావు, మౌనికలను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన కొమ్మినేని ఆంజనేయులు, మాధురి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై వధువు మౌనిక'కు ఆశీర్వదించారు. మేదరమెట్లలో మండవ కిషోర్, శశిల తనయుడు మండవ ఇద్వత్ కార్తికేయ జన్మదిన వేడుక పురస్కరించుకొని హాజరై చిరంజీవి ఇద్వత్ కార్తికేయకు ఆశీస్సులు తెలిపారు. గోలి వెంకటేశ్వర్లు, లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై నూతన వధూవరులను వెంకట భార్గవి, యోగేశ్వరరావులను ఆశీర్వదించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-కొల్లూరు : విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో నూతన ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో శనివారం కొల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు కొల్లూరు ట్రాన్స్‌కో ఏఈ కె. సుధాకర్‌బాబు అన్నారు. కొల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలోని రావికంపాడు, క్రాప, కొల్లూరు, దోనేపూడి, గాజుల్లంక, పెసర్లంక, ఆవులవారిపాలెం గ్రామాలలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.